GOVERNMENT OF TAMILNADU

# మూడవ తరగతి

# STANDARD THREE

## ద్వితీయాంతరం

## TERM - II

# తెలుగు వాచకం

# TELUGU READER

**Department of School Education**

Untouchability is inhuman and a crime

Government of Tamil Nadu

First Edition - 2026

(Published under New Syllabus in Trimester Pattern)

Price : Rs.

**A call can change your life (24×7 toll free helplines for children below 18 years)**

If you are forced into
Child Marriage or Child Labour,
If you are Emotionally,
Physically, Sexually
Harassed or Abused,

CHILD LINE 1098 NIGHT & DAY

If you feel unsafe dial CHILDLINE 1098 Night & Day

Caller details will be kept confidential

If you are feeling Threatened or
being Abused or Harassed -
Emotionally, Physically or Sexually,
If you are feeling unsafe,
If you need guidance for
Examinations or Higher Education

14417 Education Information Centre

Dial 14417

Caller details will be kept confidential

**Content Creation**

State Council of Educational Research and Training

© SCERT 2026

**Printing & Publishing**

Tamil Nadu Textbook and Educational Services Corporation

# Foreword

The early years of childhood are a time of wonder-when curiosity is boundless, imagination is vivid, and every experience becomes a step in the journey of learning. These textbooks for Classes 1 to 3 have been developed to honour this spirit, creating a learning experience that is joyful, meaningful, and engaging.

Developed as part of the **Tamil Nadu State Education Policy-2025**, these books mark a significant step towards strengthening foundational education in the State. The vision and direction provided by the **Hon'ble Minister for School Education** have ensured that the policy's emphasis on child-centred, competency-based, and inclusive learning is meaningfully reflected in these materials.

The leadership of the **Additional Chief Secretary,** School Education has been instrumental in ensuring the integration of 21st-century skills and knowledge, and in shaping the textbooks into engaging story-driven learning experiences.

This is further reflected in a competency-based approach to curriculum and assessment that moves beyond rote learning to foster deep conceptual understanding and meaningful application. The integration of value education to build character, along with life skills, art and motor skill development, enables the holistic development of the child.

**The members of the High-Level Curriculum Expert Committee, the Chairperson and the members of the Curriculum Development Committee,** have provided constant guidance, shaping and refining these materials through their insights and expertise, alongside the contributions of educators and practitioners acknowledged elsewhere in this book.

At this foundational stage, learning must build strong foundations while supporting the overall development of the child. These textbooks bring together a carefully designed set of features that make learning active, engaging, and meaningful:

- Opportunities for speaking and listening, building confidence in expression
- Activities that strengthen logical thinking and conceptual understanding
- Integrated spaces for reading and writing practice within lessons
- Fine and gross motor skill development through drawing, colouring, tracing, and movement-based tasks
- Simple avenues for independent learning and self-reflection

The books also integrate values and life skills, helping children develop empathy, cooperation, responsibility and confidence.

Learning is guided by a competency-based approach that moves beyond memorisation towards understanding and application. Assessment is embedded within the learning process, making it continuous, meaningful and supportive.

These textbooks are learning companions that invite children to explore, think and express. They represent a shared commitment to enabling every child to learn with joy, grow with confidence, and build a strong foundation for the future-advancing a vision of **"Education reimagined, inclusive, equitable, and future-ready".**

**DIRECTOR**

State Council of Educational
Research and Training (SCERT)
Tamil Nadu

# THE CONSTITUTION OF INDIA

## PREAMBLE

**WE, THE PEOPLE OF INDIA,** having solemnly resolved to constitute India into a **SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC** and to secure to all its citizens:

**JUSTICE**, social, economic and political;

**LIBERTY** of thought, expression, belief, faith and worship;

**EQUALITY** of status and of opportunity;

and to promote among them all

**FRATERNITY** assuring the dignity of the individual and the unity and integrity of the Nation;

**IN OUR CONSTITUENT ASSEMBLY** this twenty-sixth day of November, 1949, do **HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.**

# జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబు సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే!

**– రవీంద్రనాథ్ ఠాగూర్.**

## జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బంగాళ మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది. వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!



# తమిళ్ తాయ్ వాళ్తు

నీరారుం కడలుడుత్త నిలమడందై కెళిలొళుగుం
సీరారుం వదనమెన త్తిగళ్ భరత ఖండమిదిల్
తెక్కణముమ్ అదిర్సిరంద ద్రావిడనల్ తిరునాడుమ్
తక్కసిరు పిరైనుదలమ్ దరిత్తనరుమ్ తిలగముమే
అత్తిలగ వాసనైపోల్ అనైత్తులగమ్ ఇన్బముర
ఎత్తిసైయుమ్ పుగళ్మనక్క ఇరుంద పెరుం
తమిళణంగే! తమిళణంగే!
ఉన్ సీరిళమై త్తిరం వియందు
సెయల్ మరందు వాళ్త్తుదుమే
వాళ్త్తుదుమే! వాళ్త్తుదుమే!

– 'మనోన్మణియం' పె.సుందరనార్.



## తమిళ్ తాయ్ వాళ్తు భావం

నీలాల కడలి మధ్య భరత ఖండమనే మహిళ ఉంది. ఆమె అతి సుందర వదన.
ఆ తల్లినొసట తీర్చిదిద్దిన కస్తూరి తిలకంలా ఉంది ద్రావిడనాడు.
ఆమె కమ్మని వలపు, తియ్యదనం, లేప్రాయం, ధీరత్వం తమిళ భాష.
అది సర్వదిశలావ్యాపించి ఉంది. అది నిత్యనూతనం, ప్రఖ్యాతం. ఆమెకు సర్వదా
విజయోస్తు! విజయోస్తు! విజయోస్తు!

కీ॥శే॥ ఆచార్య దేవెళ్ళ చిన్నికృష్ణయ్య



## జాతీయ సమైక్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంబించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

## ప్రతిజ్ఞ



"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం."

– పైడిమర్రి వేంకట సుబ్బారావు.

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి

# ముందుమాట

## తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తెలుగు భాష

**పాఠ్యపుస్తక పరిచయం:** తమిళనాడు రాష్ట్ర విద్యా విధానం 2026 ప్రకారం రూపొందించిన కొత్త తెలుగు పాఠ్య పుస్తకంలోని ముఖ్యాంశాలు.

**లక్ష్యం:** ప్రాథమిక అక్షరాస్యతను కేంద్రంగా చేసుకొని పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారు సమాజంతో కలిసి జీవించేలా మార్గ నిర్దేశం చేయడం జరిగింది. పాఠ్యప్రణాళిక పిల్లల సహజ సిద్ధమైన జిజ్ఞాసను ప్రోత్సహించేలా చిత్రకథలు, గేయాలు, అభ్యాసాలు, భాషాక్రీడలతో ఈ పుస్తకం రూపొందించబడింది. పిల్లలు అంతకుముందు నేర్చుకున్న విషయాలను గుర్తు చేసుకోవడానికి వీలుగా రంగురంగుల చిత్రాలు, ప్రహేళికలతో ఆకర్షణీయంగా రూపొందించబడింది.

**అభ్యసన విధానం:** ప్రతి పాఠ్యాంశం ఆలోచనలను రేకెత్తించే ప్రశ్నలతో ప్రారంభమవుతుంది. ఆ ప్రశ్నలకు సమాధానాలను విద్యార్థులే స్వయంగా వెతికి తెలుసుకునే విధంగా రూపొందించబడింది. దీనివల్ల వినడం, మాట్లాడడం,చదవడం, రాయడం వంటి ప్రాథమిక భాషా నైపుణ్యాలు అలవడుతాయి.

**నైపుణ్యాల అభివృద్ధి:** అభ్యాసం చేద్దాం, సృజనాత్మక సమయం, మాట్లాడుదాం, రాద్దాం, నా వేదిక, నా మాట వంటి విభాగాలు విద్యార్థుల అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి తోడ్పడతాయి.

**పఠన నైపుణ్యాల అభివృద్ధి:** వేగంగా చదవడం, స్పష్టంగా చదవడం, చదివి ఆలోచించడం, పోల్చి చూడటం, ఉన్నత స్థాయి ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వంటి విభాగాలు, (పాఠ్య సారాంశం – చదవండి – సమాధానం ఇవ్వండి) పిల్లలు స్వయంగా ఆసక్తితో వెతికి చదివేలా మార్గ నిర్దేశం చేస్తాయి.

**రచనా నైపుణ్యాలు:** చెప్పేది రాయడం (Dictation), చిత్రాన్ని చూసి రాయడం, అనుకరించి రాయడం, వంటి అభ్యాసాల ద్వారా పిల్లలలో రాయడం పట్ల ఆసక్తిని, నైపుణ్యాన్ని పెంపొందించేలా ఈ పుస్తకం రూపొందించబడింది. తరగతి గదిలో నెమ్మదిగా నేర్చుకునే పిల్లల కోసం ప్రతి పాఠం చివరలో 'నేనూ చదువుతాను' అనే ప్రత్యేక విభాగం ఉంది. ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను పెంచుతుంది.

**మూల్యాంకనం** (Self Assessment): 'నేనే చేస్తాను', 'విని సమాధానం రాయండి' వంటి విభాగాలు సులభమైన సగటు, ఉన్నత స్థాయి ఆలోచన ప్రశ్నలను కలిగి ఉంటాయి. ఇవి పిల్లలు తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా పరీక్షించుకోవడానికి సహాయపడతాయి.

**నైపుణ్యాల అభివృద్ధి:** ప్రాథమిక తరగతి పిల్లలకు అవసరమైన చలన నైపుణ్యాలు, విలువలు, జీవిత నైపుణ్యాలు, కళా నైపుణ్యాలను కేవలం పాఠాల రూపంలోనే కాకుండా చిత్రాలు, అభ్యాసాల ద్వారా కూడా అందించడం జరిగింది.

**21వ శతాబ్ద నైపుణ్యాలు:** అక్షరాస్యత, సృజనాత్మకత, పర్యావరణ అవగాహన, సమిష్టిగా పనిచేయడం, సమస్య పరిష్కారం, సంభాషణానైపుణ్యం వంటి ముఖ్యమైన నైపుణ్యాలను రంగురంగుల చిత్రాలతో నేపథ్యానికి అనుగుణంగా వివరించబడ్డాయి.

**బోధన వ్యూహాలు:** పిల్లలు వ్యక్తిగతంగా, జంటగా లేదా బృందాలుగా ఉపాధ్యాయుని పర్యవేక్షణలో కృత్యాలు చేయడానికి అవసరమైన వివరణలు ఇవ్వబడ్డాయి.

**లక్ష్యం:** వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం అనే ప్రాథమిక నైపుణ్యాలను దాటి పిల్లలను స్వతంత్రంగా ఆలోచించేలా, భాషను ఒక ఆయుధంగా మలచుకొనేలా చేయడమే ఈ పుస్తక ప్రధాన ఉద్దేశం.

**ఉపాధ్యాయులకు విన్నపం:** ఉపాధ్యాయులైన మీరు పాఠ్యపుస్తకాన్ని పిల్లలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని సరైన అభ్యాస ఫలితాలను పొందేలా మార్గ నిర్దేశం చేయండి.

# విషయ సూచిక


| అధ్యాయం | పాఠ్యాంశం | పుట సంఖ్య |
|---|---|---|
| 1 | 1. ఎగసే ఎగసే సంద్రమా.... | 1 |
| | 2. అరటి చెట్టుకు పుట్టిన రోజు | 12 |
| 2 | 3. నీతి పద్యాలు | 30 |
| | 4. సమయస్ఫూర్తి | 36 |

అధ్యాయం 1

# 1. ఎగసే ఎగసే సంద్రమా....

ఎగసే ఎగసే సంద్రమా
అంతులేని సంద్రమా
చిత్రమైన జీవులెన్నో
కలిగియున్న సంద్రమా

రెక్కల గుర్రం ఎక్కేసి
అలలపై స్వారీ చేసేద్దాం
ఓడలెన్నో చూసేస్తూ
పాటలెన్నో పాడేద్దాం

ఇసుకమేడలను కట్టేసి
హాయిగా ఆటలు ఆడేద్దాం
చిక్‌చిక్ పుల్లను దాచేస్తూ
సరదా సందడి చేసేద్దాం

ఇసుకలో గవ్వలు ఏరేసి
ఎన్నున్నాయో లెక్కిద్దాం
రంగులరాట్నం ఎక్కేస్తూ
రయ్యిమంటూ తిరిగేద్దాం

మిన్నున ఎగిరే పక్షుల బారును
సంద్రం గట్టున వీక్షిద్దాం
ఆహ్లాదాల సాయంత్రాన్ని
ఆనందంగా గడిపేద్దాం

చిత్రాన్ని చూసి పదాన్ని రాయండి.






పదాలలో ఉన్న పదాలను గుర్తించి రాయండి.

1. వానరం
2. పిల్లగాలి
3. ఆహారం
4. తేనెపట్టు
5. చందమామ
6. వేణుగానం

చదివి ఆనందించండి.

| | | | |
|---|---|---|---|
| అమ్మ | నెమలి | జంతువులు | పిండివంటలు |
| చీమ | ఉగాది | జయం | అలంకరణ |
| ఆవు | చెల్లెలు | చందమామ | దండకారణ్యం |
| చేప | ఉపాయం | జామకాయ | రాజభోగాలు |
| పృథ్వి | పిచ్చుక | శుభకృతు | దిగుడు బావి |

కింది చిత్రాన్ని ధాన్యాలతో అలంకరించండి.



సముద్ర తీరానికి మీరు ఎప్పుడైనా వెళ్ళారా? వెళ్ళినట్లయితే మీ అనుభవాలను మీ మిత్రులతో చర్చించి రాయండి.

# మా ఊరు

అందమైన మా ఊరు
ఊరి పక్కన సెలయేరు
ఏటి పక్కన చూస్తుంటే
ఎన్నెన్నో అందాలు

ఎత్తైన కొండలెన్నో
నింగిని తాకే చెట్లెన్నో
స్వచ్ఛమైన గాలినిస్తూ
అందరికి హాయినిస్తాయి

పచ్చ పచ్చని పైరులన్నీ
కనువిందు చేస్తాయి
చక్కనైన పంటలెన్నో
సమృద్ధిగ పండుతాయి

చిరుగాలి వీస్తుంటే
తోటలోని పువ్వులన్ని
అటు ఇటూ ఊగుతాయి
పరిమళాలు పంచుతాయి

రకరకాల రుచులతో
తోటలోని పండ్లన్నీ
రారమ్మని పిలిచినట్లు
ఆహ్వానం పలుకుతాయి

మా మంచి మనుషులు
మా ఊరి ప్రజలు
ఒకరికొకరు తోడుంటూ
సంతోషాన్ని పంచుకుంటాం



## చేసి అభ్యసిద్దాం

### కింది పదాలకు అర్థాలను జతపరచి రాయండి.

1. పరిమళం - మనుషులు
2. సమృద్ధిగా - పిలుపు
3. ఆహ్వానం - సువాసన
4. ప్రజలు - పుష్కలంగా

1 _____

2 _____

3 _____

4 _____

### కింది వాటికి తగిన వ్యతిరేక పదాలను గుర్తించి రాయండి.

(దుఃఖం, పొట్టి, చెడు, వేడిగా)

1. చల్లగా ×
2. మంచి ×
3. పొడవు ×
4. సంతోషం ×

### గేయంలో మీకు నచ్చిన పదాలను రాయండి.

( ) ( ) ( ) ( )

( ) ( ) ( ) ( )

## ఆలోచించి జవాబిస్తాను.

రఘు మరియు కుమార్ ఇద్దరూ స్నేహితులు. వాళ్ళు ప్రతిరోజూ సాయంత్రం వీధిలో ఆడుకునేవారు. చీకటి పడగానే ఇళ్ళకు వెళ్ళి చక్కగా చదువుకునేవారు. బడిలో మాష్టారు కూడా వాళ్ళను మెచ్చుకునేవారు.

1. కుమార్ స్నేహితుని పేరేమి?

_____

2. రఘు మరియు కుమార్ ఎప్పుడు ఆడుకునేవారు?

_____

3. వాళ్ళిద్దరినీ మెచ్చుకున్నది ఎవరు?

_____

రఘు, కుమార్ వాళ్ళ బడి ఉన్న చిత్రాన్ని గుర్తించండి.








కింది పదాలలోని మొదటి అక్షరాన్ని దీర్ఘంగా మార్చి రాయండి.

1. కలం కాలం
2. దరి _____
3. జమ _____
4. పట _____
5. దివి _____

చదివి జవాబులివ్వండి.

పద పట్టిక

| | | | |
|---|---|---|---|
| సెలయేరు | పరిమళాలు | సంతోషం | ఊరు |
| కొండలు | ఆహ్వానం | ఊగు | అందమైన |
| పైరులు | రుచులు | అటు ఇటు | సమృద్ధి |
| తోట | మనుషులు | చిరుగాలి | ప్రజలు |
| పువ్వులు | ఒకరికొకరు | పంటలు | కనువిందు |

1. ఊరు పక్కన _____ ఉంది.
2. ఎత్తైన చెట్లు _____ ని తాకుతాయి.
3. రెండక్షరాల పదాలను రాయండి.

   _____ _____ _____ _____ _____

4. మూడక్షరాల పదాలను రాయండి.

   _____ _____ _____ _____ _____

## కొనసాగించి రాయండి.

అరిసెలండీ అరిసెలు

నోరూరించే అరిసెలు

బియ్యం బెల్లం కలిపి చేసిన

తియ్యనైన అరిసెలు

దీపావళి పండుగకు

అమ్మ చేసిన అరిసెలు

అన్నయ్యకి నాలుగు



## చెప్పగా విని రాయండి.

## చదవండి, జవాబు ఇవ్వండి.

- మా ఊరు పారే సెలయేరుతో, చెట్లతో, పచ్చని పంటలతో, ఎత్తైన కొండలతో అందంగా ఉంటుంది.
- మా ఊరిలో పంటలు సమృద్ధిగా పండుతాయి.
- చల్లని గాలి వీచినప్పుడు పువ్వుల పరిమళం ఊరంతా వ్యాపిస్తుంది.
- మా ఊరి ప్రజలు ఎంతో మంచివారు.



### చదవడానికి పట్టిన సమయం

1. __ : __
2. __ : __
3. __ . __

## ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి

1) ఊరి అందాలు తెలపండి.

_____

2) ఊరిలో పంటలు _____ పండుతాయి.

## నీ / మీ స్నేహితుని తోటను గూర్చి రాయండి.

_____

_____

_____

_____

_____

## మాట్లాడుదాం.

నా ఊరు




## అభ్యసన పయనం

### సృజనాత్మక సమయం.

- గేయాన్ని విద్యార్థులు ఒక్కో రాగంతో పాడవచ్చు.
- గేయ సారాంశాన్ని వర్ణించి వాళ్ళ స్నేహితులతో చర్చించవచ్చు.



## నేను నేర్చినవి



అ. గేయాన్ని నాకు నచ్చిన రాగంతో పాడుతాను. ☐

ఆ. గేయ సారాంశాన్ని చదివి అర్థం చేసుకుంటాను. ☐

ఇ. కొత్త పదాలను గుర్తిస్తాను. ☐

ఈ. చెప్పిన పదాలను విని రాస్తాను. ☐

# 2. అరటి చెట్టుకు పుట్టిన రోజు

వృక్షసంపద ప్రకృతికి అమూల్యమైన వరం. మనకు ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తున్న అరటి చెట్టును గురించి ఈ పాఠంలో తెలుసుకుందామా!

సాన్విక తన స్నేహితులతో ఆ తోటలో ఆడుకుంటున్నది. ఆ తోటంతా పచ్చని అరటి చెట్లతో కళకళలాడుతున్నది. సాన్విక అక్కడ ఉన్న అరటి చెట్టునే చూస్తోంది. అప్పుడు ఏం జరిగిందో చూద్దామా?




పాపా ! ఈ రోజు నా పుట్టిన రోజు.
మరి పుట్టిన రోజుకి నీకేం బహుమతి కావాలి?


అలాగే! అరటి చెట్టూ. మరి నువ్వు నాకేమిస్తావు?
నాకు ప్రతిరోజూ నీళ్ళు పోసి అప్పుడప్పుడూ కలుపు తీసి సేంద్రియ ఎరువులు వెయ్యి. అదే నాకు గొప్ప బహుమతి.


తియ్యనైన అరటిపండ్లను ఇస్తాను. అరటి కాయలు, పువ్వు, కాండంతో కమ్మనైన వంటలు చేసుకోవచ్చు. నా ఆకుల్లో భోజనం చేయడం ఎంతో ఆరోగ్యదాయకం. నా నారతో పూలమాలలు కట్టవచ్చు. చీరలు నేయవచ్చు.


చాలా సంతోషం అరటి చెట్టూ ! నీ దినచర్య ఏమిటో చెబుతావా?
పచ్చ పచ్చని ఆకులు కనువిందు చేస్తాయి. పక్షులు నా మీద వాలి పాటలు పాడుతాయి. సీతాకోకచిలుకలు నా చుట్టూ తిరుగుతాయి.


ఓ పాపా ! నీకు ఒక రహస్యం చెప్పనా? నాలోని ఏ భాగం వృథా కాదు.
అవునా!


మరొక్క మాట... ఆకులతో, పువ్వుతో, కాయలతో నిండుగా ఉన్న నన్ను అన్ని శుభకార్యాలలోను వాకిట్లో అలంకరిస్తారు.


ప్రతి ఒక్కరూ ఒక అరటి చెట్టును పెంచాలన్నదే నా కోరిక.
మరి నీకేదైనా కోరిక ఉందా?







చూశారా పిల్లలు అరటి చెట్టు గొప్పదనం. మరి మనం కూడా అరటి చెట్టును ఆదర్శంగా తీసుకుందామా ?

## చేసి అభ్యసిద్ధాం

### అర్థాలను గుర్తించి రాయండి.

| మంచి పని | దగ్గరగా వచ్చి | కృతజ్ఞతలు | కానుక |
|---|---|---|---|

1. ధన్యవాదాలు _____
2. శుభకార్యం _____
3. బహుమతి _____
4. దరి చేరి _____

### వ్యతిరేక పదాలను జతపరచి రాయండి.

| | | |
|---|---|---|
| 1. కాయ | × | అశుభం |
| 2. కోరిక | × | తుంచడం |
| 3. గొప్పతనం | × | నిరాస |
| 4. శుభం | × | చిన్నతనం |
| 5. పెంచడం | × | పండు |

1. _____
2. _____
3. _____
4. _____
5. _____

కథలో గల మూడక్షరాల పదాలను గుర్తించి రాయండి.

1 ——————

2 ——————

3 ——————

4 ——————

5 ——————

6 ——————

7 ——————

8 ——————

9 ——————

10 ——————

చెట్లను వాటి పండ్లతో జతపరచండి.

1 

సపోట పండ్లు

2 

మామిడి పండ్లు

3 

దానిమ్మ పండ్లు

4 

జామపండ్లు

5 

అరటి పండ్లు

## అక్షరాలను క్రమపరచి అర్థవంతమైన పదాలను రాయండి.

1. ట  ర  అ  తో  టి  _____

2. సం  ద  క్ష  వృ  ప  _____

3. ల  పూ  ల  మా  _____

4. ర  నా  ర  చీ  _____

5. చి  సీ  క  లు  కో  తా  క  _____

## సరియైన జవాబును ఎన్నుకొనండి.

1. పాప తోటలో _____ తో మాట్లాడినది.

   అ) మామిడి చెట్టు  ఆ) అరటి చెట్టు  ఇ) రావి చెట్టు

2. అరటి చెట్టులోని ఏ పదార్థంతో చీరలు నేస్తారు?

   అ) పువ్వు  ఆ) కాయ  ఇ) నార

3. అరటి చెట్టు ద్వారా లభించే తియ్యని పదార్థం_____

   అ) పండు  ఆ) కాండం  ఇ) ఆకులు

## పాఠంలో నీకు నచ్చిన పదాలను గీత గీసి రాయండి.

_____  _____  _____

_____  _____  _____

_____  _____  _____

_____  _____  _____

## చదవండి – జవాబివ్వండి.



అరటితోటలో పిల్లలు ఆడుకుంటున్నారు.

అరటి చెట్టు పిల్లలతో మాట్లాడింది.

తనకు రోజూ నీళ్ళు పోసి, సేంద్రియ ఎరువులను వేయమంది. తన ఆకులు, పువ్వు, కాయలు, పండ్లు కాండం అన్నీ ఎంతో మంచివని, అందరికీ ఉపయోగపడతాయని చెప్పింది. పిల్లలను ప్రతి ఇంటి పెరటిలోను అరటిచెట్లను నాటి పెంచమంది.

చదవడానికి పట్టిన సమయం

1. __ : __ 2. __ : __ 3. __ : __

**1.** అరటి చెట్టు పిల్లలను ఏమి కోరింది?

_____

**2.** పిల్లలు ఎక్కడ ఆడుకున్నారు?

_____

## చెప్పగా విని రాయండి.

మాట్లాడుదాం.

## నాకు నచ్చిన చెట్టు




చదివి జవాబులివ్వండి.

### పద పట్టిక

| | | | |
|---|---|---|---|
| శుభకార్యం | కనువిందు | ఎరువులు | అలంకరణ |
| సీతాకోకచిలుక | కలప | బహుమతి | వృక్షసంపద |
| పూలమాలలు | నార | కమ్మనైన | అరటి పువ్వు |
| కాండం | గొప్పదనం | సేంద్రియ | ఎరువులు |

1. అరటి చెట్టు చుట్టూ తిరిగేవి _____

2. అరటి చెట్టు మన _____

3. ఎక్కువ అక్షరాలను కలిగిన పదాలు _____, _____, _____

4. పద పట్టికలో నీకు నచ్చిన పదంతో సొంతవాక్యం రాయండి.

_____

అన్ని పదాలను త్వరగా చదివాను

కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

1. అరటి చెట్టు ద్వారా మనకు లభించేవి ఏవి?

2. అరటి ఆకులు మనకు ఎలా ఉపయోగపడుతాయి?

మీకు నచ్చిన ఏదైనా చెట్టును గూర్చి రాయండి.

పాఠాన్ని ఆధారంగా చేసుకొని కొన్ని ఏకవచన, బహువచన పదాలను రాయండి.

ఉదా: చెట్టు– చెట్లు

1. 
2. 
3. 
4. 
5. 
6. 

## భాషను గురించి తెలుసుకుందాం

అర్థవంతమైన పదాలతో వాక్య నిర్మాణం జరుగుతుంది.

భాషాభాగాలు ముఖ్యంగా ఐదు రకాలు.

అవి : 1. నామవాచకం 2. సర్వనామం 3. విశేషణం

4. క్రియ 5. అవ్యయం

1. నామవాచకం : పేర్లను తెలిపేది నామవాచకం.
   ఉదాహరణ: రవి, గీత, కలం

2. సర్వనామం: నామవాచకానికి బదులుగా వాడబడేది సర్వనామం.
   ఉదాహరణ: అతడు, ఆమె, నేను, నువ్వు, అది మొదలగునవి

3. విశేషణం: నామవాచక, సర్వనామాల రూప గుణాలను తెలిపేది విశేషణం.
   ఉదాహరణ: ఎర్రని గులాబీ, చల్లని చంద్రుడు

4. క్రియ: పనిని తెలిపేది క్రియ.
   ఉదాహరణకు: అమ్మ అన్నం వండెను.

5. అవ్యయం : లింగ, వచన, విభక్తులు లేని పదాలు అవ్యయాలు.
   ఉదాహరణకు: ఔర, అయ్యో, ఓహో

కింది వాక్యాలలోని భాషాభాగాలను గీత గీసి గుర్తించండి

1. అవంతిక నెల్లూరుకు వెళ్ళింది.

2. రవి బడికి వెళ్ళాడు, అతడు పాఠం చదివాడు.

3. అనురాధ అందంగా బొమ్మలు గీసింది .

4. అమ్మ చేసిన లడ్డులు తీయగా ఉన్నాయి.

5. ఆహా! ఈ భవనం ఎంత ఎత్తుగా ఉంది.

## ఉచ్చరిద్దాం అభ్యసిద్దాం.




లక్ష భక్ష్యములు భుజించు లక్ష్మయ్యకు
ఒక భక్ష్యము లక్ష్యమా?

కాకీకి కాకీకే కోక
కాకికి కోకెలా

## అభ్యసన పయనం

### సృజనాత్మక సమయం

- పాఠ్య కథను చెప్పవచ్చు.
- కొత్త కథను రూపొందించి చెప్పవచ్చు.



## నేను నేర్చినవి



అ. చదివిన కథను చెప్పడానికి తెలుసు. ☐
ఆ. వ్యతిరేక పదాలను కనుగొనడానికి తెలుసు. ☐
ఇ. చిత్రాన్ని చూసి మాట్లాడడానికి తెలుసు. ☐

# మనోరంజిత పుట

## చేసి ఆనందించండి















## నేను చదువుతాను; రంగులు దిద్దుతాను

| | |
|---|---|
| కు | ఖు |
| గు | ఘు |
| చు | ఛు |
| జు | ఝు |
| టు | ఠు |
| డు | ఢు |
| ణు | తు |
| థు | దు |
| ధు | ను |
| పు | ఫు |
| బు | భు |
| ము | యు |
| రు | ఱు |
| లు | ళు |
| వు | శు |
| షు | సు |
| హు | క్షు |

కు దు లు ళు ము గు
చు షు పు
టు రు
యు తు
సు హు డు వు
శు జు ను బు



### పులుపు



పు
పులు → పులు
పులుపు → పులుపు

### కునుకు

కు
కును → కును
కునుకు → కునుకు

చురుకు పులుపు నుదురు జుట్టు యువతి
బురద కుసుమం ముతక దున్నపోతు గుడ్లగూబ
సుద్దముక్క శునకం ముసిముసి నవ్వు కుండ
నువ్వులు గుంపు దురాశ మట్టి కుండ మునగ



కుండ
మట్టి కుండ
రంగు రంగుల మట్టి కుండ

పులుపు పులుపు పులుపు
చింతకాయ పులుపు
నునుపు నునుపు నునుపు
దూరపు కొండలు నునుపు



## నేను చదువుతాను; రంగులు దిద్దుతాను



డూ నూ మూ పూ టూ
తూ గూ బూ భూ జూ
కూ చూ దూ సూ ధూ

| | |
|---|---|
| కూ | ఖూ |
| గూ | ఘూ |
| చూ | ఛూ |
| జూ | ఝూ |
| టూ | ఠూ |
| డూ | ఢూ |
| ణూ | తూ |
| థూ | దూ |
| ధూ | నూ |
| పూ | ఫూ |
| బూ | భూ |
| మూ | యూ |
| రూ | ఱూ |
| లూ | ళూ |
| వూ | శూ |
| షూ | సూ |
| హూ | క్షూ |



### కూతురు

కూ
కూతు → కూతు
కూతురు → కూతురు

### తూనీగ

తూ
తూనీ → తూనీ
తూనీగ → తూనీగ



తూనీగ గూడు దూడ మూత నూరు గూడూరు
పూతరేకు సూర్యుడు చూడు ఆవు నూలుపోగు
కూతురు యూరియా పూసల చట్రం కూరగాయలు
కూనలు సూది రూపాయి బూడిద పూలబుట్ట





పాట
కోకిల పాట
ఇంపైన కోకిల పాట

తూనీగ తెచ్చిన తేనె
దూడ త్రాగిన పాలు
రూప కోసిన పువ్వులు
గూటికి చేరిన గువ్వలు



## నేనే చేస్తాను

చెప్పగా విని రాయండి.

చదివి చూపండి.



## చదివి జవాబులివ్వండి.



చింత చెట్టు దాదాపు 24 మీటర్లు ఎత్తు పెరుగుతుంది. దీని ఆకులు చిన్నవిగా ఉంటాయి. రాత్రి సమయంలో దీని ఆకులు ముడుచుకుంటాయి. లేత చింత చిగురును, చింత పండును వంటలలో ఉపయోగిస్తారు. చింతకాయ గుజ్జులో విటమిన్-బి, కాల్షియం వంటి పోషకాలు ఉన్నాయి. చింత చెట్టు కలప కొయ్య సామాగ్రికి ఉపయోగపడుతుంది.

1. చింత చెట్టు ఎన్ని మీటర్ల ఎత్తు పెరుగుతుంది?

   5 ☐ 24 ☐

2. చింత ఆకులు_____ ఉంటాయి. (చిన్నవిగా/పెద్దవిగా)

3. సరియైన జవాబును (✓) చేయండి.

   ❖ చింత చెట్టు చిన్నదిగా ఉంటుంది. ☐

   ❖ చింతపండును వంటలలో ఉపయోగిస్తాం. ☐

   ❖ చింతకాయలు తియ్యగా ఉంటాయి. ☐

4. చింత గుజ్జులో గల పోషకాలను రాయండి.

   _____

5. చింతచెట్టు కలప _____ కి ఉపయోగపడుతుంది.

అధ్యాయం **2**

# 3. నీతి పద్యాలు

1. గంగిగోవు పాలు గరిటెడైనను చాలు
కడవెడైన నేమి ఖరము పాలు
భక్తి గలుగు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ!



**భావం:** కడవ నిండా ఉన్న గాడిద పాల కంటే, శ్రేష్ఠమైన ఆవు పాలు గరిటెడున్నా చాలు. ప్రేమతో పెట్టే భోజనం పట్టెడైనను చాలు కదా!

2. వేరు పురుగు చేరి వృక్షంబు జెఱచును
చీడ పురుగు జేరి చెట్టు జెఱచు
కుత్సితుండు చేరి గుణవంతు జెఱచురా
విశ్వదాభిరామ వినురవేమ!



**భావం:** వేరులో చేరిన పురుగు ఎంతటి చెట్టునైనా నాశనం చేస్తుంది. అలాగే దుర్గుణములు కలిగిన వానితో సజ్జనుడు చెలిమి చేసినచో వాడును దుర్జనుడగును.

3. అనగ ననగ రాగమతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!



భావం: పాడగా పాడగా రాగం వృద్ధి పొందును. తినగ తినగ వేపాకు కూడా తియ్యగా అనిపించును. అలాగే పట్టుదలతో చేస్తే ఎంతటి పనినైన సాధించవచ్చు.

4. పసుల వన్నె వేఱు పాలేక వర్ణమౌ
పుష్పజాతి వేఱు పూజ యొక్కటే
దర్శనంబు వేఱు దైవంబు ఒక్కటే
విశ్వదాభిరామ వినురవేమ!



భావం: వివిధ రంగులున్నా పశువుల పాల రంగు ఒక్కటే. ఏ పూలతో పూజించినా పూజ పరమార్థం ఒక్కటే. విభిన్న రూపాల్లో పూజించినా భగవంతుడు ఒక్కడే.

5. తప్పులెన్నువారు తండోపతండంబు
లుర్వి జనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!



భావం: లోకంలో ప్రతి ఒక్కరిలోను తప్పు ఉంటుంది. ఎదుటి వారి తప్పును సులభంగా ఎత్తిచూపుతారు కానీ తమ తప్పును మాత్రం గుర్తించరు.

## చేసి అభ్యసిద్ధాం

### అర్థాలను గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| శ్రేష్ఠమైన ఆవు | మంచివాడు | గాడిద | వేపాకు | రంగు |

1. వేము _____
2. వర్ణం _____
3. సజ్జనుడు _____
4. గంగిగోవు _____
5. ఖరం _____

### మీకు తెలిసిన కొన్ని జంట పదాలను రాయండి.

1. అనగ అనగ
2. తినగ తినగ



## వ్యతిరేక పదాలను జతపరచి రాయండి.

| | | |
|---|---|---|
| **1.** తప్పు | × | అధమం |
| **2.** దుర్జనుడు | × | చేదు |
| **3.** ప్రియం | × | ఒప్పు |
| **4.** తీపి | × | సజ్జనుడు |
| **5.** శ్రేష్ఠం | × | అప్రియం |

1 ——————————

2 ——————————

3 ——————————

4 ——————————

5 ——————————

## ఖాళీలను పూరించండి.

1. పుష్ప జాతి వేఱు _____

2. ఉర్విజనులకెల్ల _____

3. కడవడైననేమి _____

4. సాధనమున పనులు _____

## దిత్వాక్షర పదాలను రాయండి.

1. _____
2. _____
3. _____
4. _____
5. _____
6. _____
7. _____
8. _____



## క్రింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

1. సజ్జనులు ఎవరితో చెలిమి చేయకూడదు?

_____

2. వేమన ఏ పాలను శ్రేష్ఠమని చెప్పాడు?

_____

3. సాధనతో సమకూరేవి ఏవి?

_____

## మాట్లాడుదాం

### నాకు ఇష్టమైన పద్యం




## అభ్యసన పయనం

### సృజనాత్మక సమయం

- పద్యాలను రాగం మార్చి పాడవచ్చు.
- మరికొన్ని నీతి పద్యాలను స్నేహితులతో చర్చించవచ్చు.



## నేను నేర్చినవి



అ. పద్యాలను చదవడానికి నేర్చుకున్నాను. ☐

ఆ. పద్య భావాలను అర్థం చేసుకున్నాను . ☐

ఇ. పద్యాలలోని నీతిని తెలుసుకున్నాను. ☐

# 4. సమయస్ఫూర్తి

సమయస్ఫూర్తితో ఎంతటి సమస్యనైనా ఎలా సులభంగా పరిష్కరించుకోవచ్చో ఈ పాఠం ద్వారా తెలుసుకుందామా?

పూర్వం హంపి విజయనగరాన్ని శ్రీకృష్ణదేవరాయలు పరిపాలించేవాడు. అతని ఆస్థానంలో అష్టదిగ్గజ కవులు ఉండేవారు. కృష్ణదేవరాయలు తమ ఆస్థాన కవుల సమయస్ఫూర్తిని పరీక్షించాలనుకున్నాడు. అందుకుగాను ఒకనాడు అష్టదిగ్గజాలను పిలిచి మీ అందరికీ ఐదు వేల బంగారు నాణేలను ఇవ్వాలనుకుంటున్నాను. మీరు ఆ నాణేలను ఖర్చు పెట్టాలంటే ఒక షరతు. ప్రతి నాణేన్ని ఖర్చు పెట్టేముందు నా ముఖం చూడాలి. లేదంటే శిక్ష తప్పదు అని అనగానే అష్టదిగ్గజాలందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.



తదుపరి కృష్ణదేవరాయలు అష్టదిగ్గజాలు అందరికీ తలా 5 వేల నాణేలను ఇచ్చాడు. రాజు ఇచ్చిన నాణేలతో అందరూ ఆనందంగా తమ తమ ఇంటికి చేరుకున్నారు. కొన్ని రోజుల తర్వాత కృష్ణదేవరాయలు అష్టదిగ్గజాలందర్నీ పిలిచి మీరు నాణేలను ఏ విధంగా ఖర్చు పెట్టారు? అని అడిగాడు. దానికి వారు ప్రభూ మీ ముఖం చూడకుండా ఒక్క నాణెం కూడా ఖర్చు పెట్టలేకపోయాం. మొత్తం నాణేలను వెనక్కి తీసుకొచ్చాం అని చెప్పారు.



కృష్ణదేవరాయలు తెనాలి రామలింగడి వైపు చూస్తూ మరి నీవు ఏమి చేసావు రామలింగ? అని అడగ్గా దానికి రామలింగడు ప్రభూ నేను ఐదు వేల బంగారు నాణేలను ఖర్చు పెట్టాను. నేను ఎన్నో వస్తువులు కొన్నాను. అలాగే నేను వేసుకున్న అత్యంత విలువైన ఈ హారం కూడా ఆ నాణేలతో కొన్నదే అని చెప్పాడు.

ఆ మాటలకు కృష్ణదేవరాయలు కోపంతో నువ్వు నా ఆజ్ఞ పాటించలేదన్నమాట అని అనగానే రామలింగడు ఎంత మాట ప్రభూ! ఏనాడైనా మీ శాసనాన్ని నేను మీరానా? ప్రతి నాణెం మీ ముఖం చూసే ఖర్చు పెట్టాను అని అన్నాడు.



అందుకు కృష్ణదేవరాయలు అదెలా సాధ్యం రామలింగా! నేను సభలోనే ఉన్నాను, ఒక్కరోజు కూడా నువ్వు నాణేలను ఖర్చు పెట్టేటప్పుడు నా దగ్గరకు రాలేదు అని అన్నాడు. దానికి రామలింగడు చిరునవ్వుతో ప్రభూ ఖర్చు పెట్టేముందు ప్రతి నాణెం పైన ఉన్న మీ ముఖ ముద్రను చూశాను. అని అనగానే రామలింగని తెలివికి, సమయస్ఫూర్తికి మురిసిన రాయలు మెచ్చుకొని అతడికి మరో ఐదు వేల బంగారు నాణేలను బహూకరించాడు. సభలోని వారందరూ రామలింగని సమయస్ఫూర్తిని ఎంతో మెచ్చుకున్నారు.



చూశారా పిల్లలు! రామలింగని సమయస్ఫూర్తి అతనికి ఎంత ప్రశంసను తీసుకొచ్చిందో! మరి మీరు కూడా సమయస్ఫూర్తితో నడుచుకోవడానికి ప్రయత్నిస్తారా?

## చేసి అభ్యసిద్ధాం

### కింది పదాలకు అర్థాలను కనుగొని రాయండి.

| బహుమానం | భూమి | శాసనం | విలువైన | అష్టదిగ్గజాలు |
|---|---|---|---|---|

1. ఆజ్ఞ _____
2. వెలలేని _____
3. ఉర్వి _____
4. ఎనిమిది ఏనుగులు _____
5. కానుక _____

### వ్యతిరేక పదాలను జతపరచి రాయండి.

| | | |
|---|---|---|
| 1. ఖర్చు | × | అప్రశంస |
| 2. సాధ్యం | × | శాంతం |
| 3. కోపం | × | పొదుపు |
| 4. ప్రశంస | × | విలువ లేని |
| 5. విలువైన | × | అసాధ్యం |

1. _____
2. _____
3. _____
4. _____
5. _____

## కథలో నీకు నచ్చిన పదాలను రాయండి.

1. _____
2. _____
3. _____
4. _____
5. _____
6. _____
7. _____
8. _____
9. _____
10. _____

ఎక్కువ పదాలను ఒకే విధంగా రాసిన స్నేహితుడు _____

ఒకే విధంగా రాసిన పదాల సంఖ్య _____

## చదివి జవాబులివ్వండి.

### పద పట్టిక

| | | | |
|---|---|---|---|
| ఆజ్ఞ | ఆస్థానం | మురిసిన | సమయస్ఫూర్తి |
| ఖర్చు | ఆనందం | చిరునవ్వు | రామలింగడు |
| ఐదు | షరతు | విలువైన | అష్ట దిగ్గజం |
| సభ | తెలివి | వస్తువులు | నాణేలను |
| ముద్ర | శాసనం | బహుమతి | ముఖముద్ర |

1. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో ఉండిన కవి _____

2. రాజు పరీక్షింపదలచినది _____

3. నాణెం మీద ఉండేది _____

అన్ని పదాలను త్వరగా చదివాను

## చదవండి, జవాబు ఇవ్వండి.



శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజాలుండేవారు. రాజు వారి సమయస్ఫూర్తిని పరిక్షింపదలచాడు. ఐదు వేల నాణేలను ఇచ్చాడు. తన ముఖం చూడకుండా ఖర్చుపెట్టకూడదన్నాడు. కవులు రాజాజ్ఞ పాటించలేక పోయారు. తెనాలి రామలింగడు ఐదు వేల నాణేలు ఖర్చు పెట్టాడు. రాజు తన ఆజ్ఞ మీరావన్నాడు. నాణెం మీద రాజు ముఖ ముద్ర చూసానన్నాడు రామలింగడు. రాజు అతని సమయస్ఫూర్తికి మురిసి మరో 5 వేల నాణేలను బహుకరించాడు.

### చదవడానికి పట్టిన సమయం

1. __ : __ 2. __ : __ 3. __ : __

1) రాజు కవులకు ఇచ్చినది _____.

2) కవుల సమస్ఫూరిని పరీక్షింపదలచినది _____.

3) అచ్చులతో మొదలయ్యే పదాలు _____.

### చెప్పగా విని రాయండి.

రాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులను తెలుసుకొందాం.




శ్రీకృష్ణ దేవరాయలు

## వాక్యాన్ని నిర్మిద్దాం.




కవిత బడికి వెళ్ళుచున్నది.




_____ _____ _____




_____ _____ _____




_____ _____ _____

## జవాబివ్వండి.

1. హంపి విజయనగరాన్ని ఎవరు పరిపాలించేవారు?

జ _____

2. కృష్ణదేవరాయలు ఎవరి సమయస్ఫూర్తిని పరీక్షించాలనుకున్నాడు?

జ _____

3. కృష్ణదేవరాయలు అష్టదిగ్గజాలకు ఏమని షరతు పెట్టాడు?

జ _____

4. తెనాలి రామలింగని సమయస్ఫూర్తి ఎటువంటిది ?

జ _____

## క్రమ పద్ధతిలో రాయండి.

- ❖ గాలికి చెట్ల కొమ్మలు యుద్ధభేరికి తగిలి ధాం..ధాం అన్న శబ్దం వినిపించింది.
- ❖ చివరకు నక్క అరణ్యంలోని ఓ యుద్ధ భూమికి వచ్చింది.
- ❖ అరణ్యంలో ఒక నక్క ఆకలితో అలమటిస్తూ తిండి కోసం అడవంతా తిరిగింది.
- ❖ నక్క ఆ శబ్దానికి భయపడి చెట్టు చాటున నక్కింది.
- ❖ తీరా చూస్తే చర్మం, కర్రా తప్ప లోపల అంతా ఖాళీగా ఉంది.
- ❖ కొద్ది క్షణాలు ఆలోచించి చివరికి యుద్ధభేరి వద్దకు వెళ్లింది.
- ❖ అయ్యోమని నక్క నిరాశతో బాధపడింది.
- ❖ యుద్ధభేరి నిండుగా తిండి దాచి ఉంచారనుకుని పేరాశతో కొరికి చూసింది.



1. అరణ్యంలో ఒక నక్క ఆకలితో అలమటిస్తూ తిండి కోసం అడవంతా తిరిగింది.
2. _____
3. _____
4. _____
5. _____
6. _____
7. _____
8. _____
9. _____

## మాట్లాడుదాం.

నాకు నచ్చిన కవి




## ఖాళీలను పూరించండి.

1. శ్రీకృష్ణదేవరాయలు అష్టదిగ్గజాలకు _____ బంగారు నాణేలను ఇచ్చాడు.
2. శ్రీకృష్ణదేవరాయలు _____ పరిపాలించేవాడు.
3. తెనాలి రామలింగడు ప్రతి నాణెంపైన _____ చూసేవాడు.
4. అష్టదిగ్గజాలకు నాణేలను ఇచ్చినవారు _____.
5. రామలింగడు _____ నాణేలను ఖర్చు పెట్టాడు.

## అక్షరాలను క్రమపరచి అర్థవంతమైన పదాలను రాయండి.

1. వ య కృ దే రా లు ష్ణ _____
2. య గ రం జ వి న _____
3. మ య ర్తి స స్థా _____
4. తె నా డు ము లి రా _____
5. ణెం బం నా రు గా _____

## భాషను గురించి తెలుసుకుందాం

### విరామ చిహ్నాలు

**1. పూర్ణ బిందువు (.)**

వాక్యం పూర్తి అయినప్పుడు చివరిగా వచ్చేది పూర్ణ బిందువు.

ఉదా: లత బడికి వెళ్ళింది.

**2. వాక్యాంశ బిందువు (,)**

చెప్పవలసిన అంశం ముగియనప్పుడు, వాక్యం పూర్తికానప్పుడు వాక్యాంశ బిందువును ఉపయోగిస్తాం.

ఉదా: అనిత, వనిత కలిసి షికారుకు వెళ్ళారు.

**3. ప్రశ్నార్థకం (?)**

ఏదైనా విషయాన్ని గూర్చి ఎదుటివారిని అడిగేటప్పుడు ఆ వాక్యం చివర ప్రశ్నార్థక చిహ్నాన్ని ఉపయోగిస్తాం.

ఉదా: మీ పేరు ఏమిటి?

**4. ఆశ్చర్యార్థకం (!)**ఆశ్చర్యాన్ని ,భయాన్ని, వింతను ,మెచ్చుకోలును తెలిపే పదాల చివర ఆశ్చర్యార్థకం గుర్తు వస్తుంది.

ఉదా: ఆహా! ఈ భవనం ఎంత ఎత్తుగా ఉందో!

**కింది వాక్యాలకు సరైన విరామ చిహ్నాలు గుర్తించి రాయండి.**

1. రవి బుద్ధిమంతుడు _____
2. మన దేశం పేరు ఏమిటి _____
3. బాలు అనిల్ కలిసి బంతి ఆట ఆడుచున్నారు _____
4. ఆహా ఆ పువ్వులు ఎంత అందమో _____
5. రాజు ఎక్కడికి వెళ్లాడు _____

చెబుతూ నేర్చుకుందాం.

అమ్మమ్మ అంటే మాకిష్టం
తాతయ్య అంటే మాకు ఇష్టం
అమ్మమ్మ కంటే తాతయ్య కంటే
వారి కథలంటేనే మాకిష్టం

## అభ్యసన పయనం

సృజనాత్మక సమయం.

- తెలిసిన నీతికథలను మిత్రులతో పంచుకోవచ్చు.
- సమయస్ఫూర్తితో సమస్యలను పరిష్కరించే విధానం గురించి చర్చించవచ్చు.



## నేను నేర్చినవి



అ. కథలోని నీతిని గ్రహించాను. ☐ ★★★

ఆ. కొనసాగించి రాయడం నేర్చుకున్నాను. ☐ ★★★

ఇ. కథలను క్రమపద్ధతిలో రాయగలను. ☐ ★★★

## నేను చదువుతాను; రంగులు దిద్దుతాను

| | | | | | |
|---|---|---|---|---|---|
| కె | పె | టె | మె | డె | చె |
| వె | నె | యె | జె | హె | లె |
| దె | గె | మె | సె | రె | తె |



| | |
|---|---|
| కె | ఖె |
| గె | ఘె |
| చె | ఛె |
| జె | ఝె |
| టె | ఠె |
| డె | ఢె |
| ణె | తె |
| థె | దె |
| ధె | నె |
| పె | ఫె |
| బె | భె |
| మె | యె |
| రె | ఱె |
| లె | ళె |
| వె | శె |
| షె | సె |
| హె | క్షె |

### నెమలి

నె

నెమ → నెమ

నెమలి → నెమలి



### మెరుపు

మె

మెరు → మెరు

మెరుపు → మెరుపు



టెంకాయ రెప్ప మెతుకు మెడ పెదవి

లెక్కలు వెలుగు తెలివితేటలు వెచ్చదనం జెర్రి

బెండకాయ నెమలి వెండి రథం తెలుగు భాష

చెక్కబల్ల తెల్లవారుజాము మెరుపు వెన్నెల సెలవు పెరుగు



గెల

అరటి గెల

తోటలోని అరటి గల

టెంక టెంక

మామిడి టెంక

చెరకు చెరకు

తీయని చెరకు





## నేను చదువుతాను; రంగులు దిద్దుతాను



ఈ మే లే వే సే హే

షే నే రే యే గే శే

చే దే పే తే మే టే

ఊ ఋ
గు ఘు
చు ఛు
జు ఝు
టు ఠు
డు ఢు
ణు తు
థు దు
ధు ను
పు ఫు
బు భు
ము యు
రు ఱు
లు ళు
వు శు
షు సు
హు క్షు

### చేతులు

చే

చేతు → చేతు

చేతులు → చేతులు



### కేతనం

కే

కేత → కేత

కేతనం → కేతనం



కేలు సేరు తేలు పేరు వేరు నేల

నేతిబీరకాయ పేరంటం చేరిక మేలిమి తెగ

జేజేలు కేదారం దేవత దేవేరి చేతిరాత

వేటగాడు దేవత దేశమాత లేత చిగురు మేఘం



మేలిమి బంగారం

తేలు కుట్టిన దొంగ

మేలు చేసిన మనిషి

మేఘం వర్షించిన నేల



మేక

బుజ్జి మేక

అందమైన బుజ్జిమేక



## నేనే చేస్తాను

చెప్పగా విని రాయండి.

చదివి చూపండి.



## కథను చదివి జవాబివ్వండి.

ఒక అడవిలో రెండు ఎలుగుబంట్లు స్నేహంతో మెలిగేవి. ఒకరోజు అవి రెండు ఆహార వేటకు వెళ్లాయి. అందులో ఒక ఎలుగుబంటి తేనె వాసనను పసిగట్టి ఆ దిక్కుగా వెదక సాగింది. కొద్దిసేపు తర్వాత ఆ ఎలుగుబంటికి ఒక తేనెపట్టు దొరికింది. కానీ మరో ఎలుగుబంటికి ఏ ఆహారం లభించలేదు. అది నిరాశతో వెనుదిరుగుచుండగా తేనెపట్టును తీసుకొస్తున్న ఎలుగుబంటు తన మిత్రునితో నీవేమి కనుగొన్నావు మిత్రమా అని అడిగింది. అప్పుడు ఆ ఎలుగుబంటు తనకి ఆహారం లభించలేదని చెప్పింది. దీంతో తన ఆహారాన్ని తన మిత్రునితో ఎలుగుబంటు పంచుకొని ఆనందించింది.



1. ఎలుగుబంటి ఏం వాసనను పసిగట్టింది?

---

2. ఎలుగుబంటి తేనెను ఎక్కడ కనుగొన్నది?

---

3. ఎలుగుబంటి తన మిత్రునితో పంచుకున్నది ఏమిటి?

---

4. సరియైన దాన్ని గుర్తించి జవాబివ్వండి.
   ఎలుగుబంటి ఎక్కడికి బయలుదేరింది?

   (అ) ఆహార వేటకి ☐

   (ఆ) స్నానానికి ☐

   (ఇ) సంచారానికి ☐

5. ఈ కథ నుండి నీవు గ్రహించినది ఏమిటి?

---

స్నానం చేస్తే తడవదు
పోయ్యిలో వేస్తే కాలదు



దారం లేకుండానే
కుట్టేదెవరు?



ఎంత దానం చేసినా తరగనిది,
అంతకంతకూ పెరిగేది.



పైనొక పలక కిందొక పలక
పలకల నడుమ మెలికల గిలక.



కుడితి తాగదు, మేత మెయ్యదు
కాని కుండెడు పాలిస్తుంది.



నీటిలో పుడుతుంది, నీటిలో
పెరుగుతుంది, బయటికి వస్తే
బ్రతుకుతుంది, మళ్ళీ నీటిలో
కలిసిపోతుంది.



# తెలుసుకుందాం

## కవి – పరిచయం



**బద్దెన**

13 వ శతాబ్దానికి చెందినవాడు.

సుమతీ శతకాన్ని రచించారు.

బిరుదు – కమలాసన.

**మారద వెంకయ్య**

16 వ శతాబ్దానికి చెందినవాడు

భాస్కర శతకాన్ని రచించారు.

కళింగ కవి,మారవి అను పేర్లతో ప్రసిద్ధి చెందారు.





**వేమన**

17వ శతాబ్దానికి చెందినవాడు.

వేమన శతకాన్ని రచించారు.

బిరుదు – ప్రజాకవి.

## Standard 3 - Telugu Reader - Term-II
## Textbook Development Team

### Subject Experts & Reviewers

**Dr. T. Rajeswari,** HOD,
Department of Telugu,
Barathi womens college
Chennai-108.

**Dr. M. Murali,** Asst professor,
Department of Telugu, Presidency college
Chennai-05.

### Coordinator

**Dr. T. Jayagandhi**
Senior Lecturer,
SCERT, Chennai-6.

### List of Authors

**Dr. G.Vasundara,** PG Asst,
SKPD Boys Hr. Sec. School, Sowcarpet,
Chennai-1.

**Dr. P. Bhavani,** PG Asst,
KTCT Girls Hr. Sec. School, Sowcarpet,
Chennai-1.

**M. Sukanya,** BT Asst
GHS, Kottambedu, Poonamallee block,
Tiruvallur District.

**B. Lakshmi Devi Amma,** SG Asst
KTCT Aided Primary School, Sowcarpet,
Chennai-1.

**Balaiah,** SGT
PUPS, Doddabelur, Kelamangalam,
Krishnagiri District.

### Art and Design Team

**M. Amalraj,**
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

**E.J. Karunakaran,** Designer

**A. Jayaseelan,** Designer

### Illustration

**Durai (Drawing Teacher)**
PUMS. Parivakkm, Poonamallee

### Wrapper Design

**Kathir Arumugam**

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at: